క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



మెతాపూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

రాయికల్: సీఎం రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ ఆమోదించడం పట్ల మైతాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రితోపాటు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు ఆదివారం రైతులు, నాయకులు క్షీరాభిషేకం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. నాయకులు తలారి రాజేశ్, అజారుద్దీన్, గరిపెల్లి శ్రీనివాస్, గంగ మల్లయ్య, సత్యనారాయణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలో ఆదివారం కాంగ్రెస్ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి మాట్లాడారు. మాజీ జెడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి, జెట్టి లింగం, అల్లూరి మహేందర్‌రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి తదితరులున్నారు.

రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొనాలి

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా పాల్గొనాలని మండల వ్యవసాయ అధికారి దీపిక ఆదివారం అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు సూచనలు, సలహాలు అందిస్తున్నారని, శాస్త్రవేత్తలతోపాటు వివిధ రకాల పంటల సాగులో అధిక లాభాలు పొందిన వారి అనుభావాలు అన్నదాతలను ఎంతగానో ఉపయోగకరంగా ఉంటున్నాయని తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన



బోర్నపెల్లిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి

రాయికల్: బోర్నపెల్లి గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణంలోని శ్రీపావని మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు డా.శ్రీకాంత్‌రెడ్డి, డా.పావనిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 200 మందికి బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మాజీ సర్పంచులు పాదం రాజు, కోల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు నరేందర్, రాజేందర్, రవీందర్, మల్లారెడ్డి, ప్రభాకర్, జలేందర్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



సీఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి: మెట్‌పల్లి సీఐగా నిరంజన్‌రెడ్డి ఆదివారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయనకు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలతోపాటు సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

సీఐల బదిలీ

జగిత్యాలక్రైం: జిల్లాలో ఇద్దరు సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్-1 ఐజీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల రూరల్ సీఐగా పని చేస్తున్న ఆరిఫ్ అలీఖాన్‌ను ఐజీ కార్యాలయానికి, ఐజీ కార్యాలయంలో పని చేస్తున్న వై.కృష్టారెడ్డిని జగిత్యాల రూరల్ సీఐగా బదిలీ చేశారు. మెట్‌పల్లి సీఐగా పని చేస్తున్న పి.నవీన్‌ను ఐజీ కార్యాలయానికి బదిలీ చేయగా.. ఐజీ కార్యాలయంలో పని చేస్తున్న ఎ.నిరంజన్ రెడ్డిని మెట్‌పల్లి సీఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన ఇన్‌చార్జి కమిషనర్



జ్యోతికి పుష్పగుచ్ఛం ఇస్తున్న చిరంజీవి

జగిత్యాలటౌన్: జగిత్యాల బల్దియా ఇన్‌చార్జి కమిషనర్‌గా నియమితులైన బి.చిరంజీవి ఆదివారం చైర్మన్ అడువాల జ్యోతిని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఏఈ శరణ్ ఉన్నారు.





ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..?

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి–కోరుట్ల మధ్య జాతీయ రహదారి పక్కన భారీ వృక్షాలు ఎండిపోయి ప్రమాదకరంగా మారాయి. ఆరపేట నుంచి మారుతినగర్ శివారు చివరి వరకు పదుల సంఖ్యలో భారీ వృక్షాలు పూర్తిగా ఎండిపోవడంతో విరిగిపడే పరిస్థితిలో ఉన్నాయి. చిన్నపాటి గాలిదుమారానికే విరిగిపడే స్థితిలో ఉన్న ఈ భారీ వృక్షాలతో ప్రమాదం పొంచి ఉంది. నిత్యం ఇక్కడి జాతీయ రహదారి గుండా పెద్ద ఎత్తున రాకపోకలు సాగుతుంటాయి. అసలే వర్షాకాలం రానున్న రోజుల్లో గాలిదుమారంతో పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందునా.. ఎండిన చెట్లు విరిగిపడే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి ఎండిపోయిన చెట్లు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



నర్సింగరావును సన్మానిస్తున్న ఆత్మకూర్ గ్రామస్తులు

మెట్‌పల్లిరూరల్: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆత్మకూర్ పెద్ద చెరువు మరమ్మతులకు రూ.19లక్షల నిధులు మంజూరయ్యాయి. నిధుల మంజూరుకు కృషి చేసిన నర్సింగరావును ఆత్మకూర్ గ్రామస్తులు ఆదివారం కలిసి సన్మానించారు. నాయకులు లింగారెడ్డి, శ్రీధర్, ప్రదీప్, భూమారెడ్డి, దిలీప్, జీవన్‌రెడ్డి, చిన్నరాజం తదితరులు పాల్గొన్నారు.

నర్సింగరావును కలిసిన సీఐ

కోరుట్ల: మెట్‌పల్లి నూతన సీఐగా నియమితులైన నిరంజన్‌రెడ్డి కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు.

కోడ్ ముగిసినా.. తొలగని ముసుగు



ఇబ్రహీంపట్నం: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసినా.. నాయకుల విగ్రహాలకు వేసిన ముసుగులు తొలగించడం లేదు. వేములకుర్తి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి అధికారులు ముసుగు వేసినా.. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసి రోజులు గడుస్తున్నా ఇంకా ముసుగు తొలగించలేదు. వెంటనే అధికారులు స్పందించి వేసిన ముసుగును తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చట్టాల అవగాహన సదస్సులో న్యాయవాదులు



పాల్గొన్న ధర్మపురి న్యాయవాదులు

ధర్మపురి: నూతన చట్టాల అవగాహన సదస్సులో ధర్మపురి న్యాయవాదులు పాల్గొన్నారు. భారత ప్రభుత్వం ఇండియన్ పీనల్ కోడ్ ఐపీపీ స్థానంలో జులై 1 నుంచి నూతనంగా అమలు చేస్తున్న మూడు చట్టాలపై హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో రెండు రోజుల నుంచి సదస్సు నిర్వహిస్తున్నారు. ఆదివారం ముగింపు సందర్భంగా ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రౌతు రాజేశ్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది దుమ్మెన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బందెల రమేశ్, జాయింట్ సెక్రటరీ మామిడాల శ్రీకాంత్, ట్రెజరీ జాజాల రమేశ్ హాజరయ్యారు.

వస్తువుల బహూకరణ



భక్తులకు అన్నం వడ్డిస్తున్న దాత

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మినృసింహస్వామి దేవస్థానంలో ప్రతిరోజు భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న ఉచిత అన్నదానం కార్యక్రమానికి వస్తు సామగ్రిని బహూకరించారు. జగిత్యాల వాస్తవ్యుడు, ఈఎన్‌టీ వైద్య నిపుణుడు సంతగిరి మధుసూదనరావ్ దంపతులు ఆదివారం దేవస్థానానికి 200 పళ్లాలు, 200 గ్లాసులను విరాళంగా అందించారు. దంపతులకు దేవస్థానం పక్షాన స్వామివారి శేష వస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది ఉన్నారు.

శ్యాం ప్రసాద్ ముఖర్జీకి నివాళి



కోరుట్ల: నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

కోరుట్ల: జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ బలిదాన్ దినోత్సవ్ సందర్భంగా పట్టణంలోని కార్గిల్ చౌక్ వద్ద ఆదివారం ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేశారు. పాలాభిషేకం చేసి నివాళి అర్పించారు. పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేశం, కౌన్సిలర్ నరేశ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదవేణి మహేశ్, సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్, పోతుగంటి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు(చొప్పదండి): కొడిమ్యాల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బలిదాన్ దివాస్ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కాయిత అంజయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి వడ్లకొండ బుచ్చిరాములు, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు అరుణ్‌కుమార్, మండల కార్యదర్శి పులి శేఖర్, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు మచ్చ రాజు, నాయకులు వెంకట్రావు, మంచాల భూమేశ్, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాయికల్: బీజేపీ ఆధ్వర్యంలో వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద ముఖర్జీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యకర్తలు మొక్కలు నాటారు. పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి, నాయకులు కుర్మా మల్లారెడ్డి, బోడుగం శ్రీకాంత్‌రెడ్డి, కునారపు భూమేశ్, శ్రీనివాస్, తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: సిరికొండ, భూషణరావుపేట గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో ముఖర్జీ వర్ధంతి నిర్వహించారు. ఎడ్మల వినోద్‌రెడ్డి, గాందారి శ్రీనివాస్, కాసోజి ప్రతాప్, గంగాధర్‌గౌడ్, శివరాం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై స్పష్టతివ్వాలి

కథలాపూర్: పంటల పెట్టుబడి కోసం ప్రభుత్వం ఇస్తామన్న రైతు భరోసా డబ్బులపై స్పష్టతివ్వాలని రైతు ఐక్యవేదిక జిల్లా నాయకులు బద్దం మహేందర్‌రెడ్డి, ముస్కు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం కథలాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వానాకాలం సీజన్ ప్రారంభమై రైతులు విత్తనాలు వేసే పనుల్లో నిమగ్నమయ్యారని, ప్రభుత్వ మాత్రం సబ్ కమిటీ పేరిట జాప్యం చేయడం సరికాదన్నారు. నాయకులు గోపిడి నారాయణ, సంతోష్‌రెడ్డి, బెజ్జారపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల తొలగింపు

సాక్షి స్పందన



మల్యాల: లంబాడిపల్లి గ్రామం నుంచి తక్కళ్లపల్లి వెళ్లే రోడ్డులో దారి కిరువైపులా చెట్ల కొమ్మలు రోడ్డుపై విస్తరించాయని, పిచ్చిమొక్కలతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారనే కథనం సాక్షిలో ఈనెల 19న ప్రచురితమవ్వగా.. పంచాయతీ అధికారులు స్పందించారు. రోడ్డుకిరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు, పిచ్చిమొక్కలను తొలగించారు.

ఘనంగా ఒలింపిక్స్ డే

మెట్‌పల్లి: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం ఒలింపిక్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వివేకానంద విగ్రహం నుంచి జాతీయ రహదారి మీదుగా పాత బస్టాండ్ శాస్త్రీ విగ్రహం వరకు టార్చ్ ర్యాలీ జరిపారు. అనంతరం ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఉపాధ్యక్షుడు గజెల్లి రాందాస్, ఫిజికల్ డైరెక్టర్ గంగాధర్ తదితరులున్నారు.

విద్యార్థినికి సన్మానం

కోరుట్లటౌన్: ఎఖీన్‌పూర్‌కు చెందిన విద్యార్థిని వొల్లెం మాధురిని స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం శాలువాతో సన్మానించారు. ఇటీవల విడుదలైన ఐసెట్ ఫలితాల్లో మాధురి రాష్ట్రస్థాయిలో 740వ ర్యాంకు సాధించింది. సంస్థ అధ్యక్షుడు రాస భూమయ్య, నిర్వాహకులు రాస నవీన్, అంబటి కరుణాకర్, చిట్యాల శంకర్, రాస గౌతమ్, మ్యాదరి మారుతి తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుడిపై చర్యలు తీసుకోండి

కథలాపూర్: ఇప్పపెల్లి గ్రామంలో మహిళా గ్రామైక్య సంఘం భవనం కోసం కొనుగోలు చేసిన స్థలం కబ్జా చేస్తున్న నాయకుడిపై చర్యలు తీసుకోవాలని మహిళలు ఆదివారం కోరారు. 30 సంవత్సరాల క్రితం మహిళా గ్రామైక్య సంఘం భవనం కోసం స్థలం కొనుగోలు చేశామన్నారు. ఇటీవల ఓ నాయకుడు ఈ భూమి తనదేనని బెదిరించి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. కబ్జా చేయాలని చూస్తే ఊరుకోమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్ పేర్కొన్నారు. పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ఎంపిక పోటీలు

జగిత్యాలరూరల్: మండలంలోని స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు ఈనెల 25న జగిత్యాల మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో గాయత్రి తెలిపారు. నాలుగో తరగతి ఎంపిక పోటీలు జరుగుతాయని, ధ్రువీకరణ పత్రాలతోపాటు ఆధార్ ఒరిజనల్, జిరాక్స్, స్టడీ సర్టిఫికెట్, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల, బర్త్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, 3వతరగతి క్లాస్ ప్రోగ్రెస్ రిపోర్టు, కులం సర్టిఫికెట్, 10 ఫొటోలతో రావాలని, 8 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఉదయం 9 గంటల్లోపు హాజరు కావాలని ఎంఈవో సూచించారు.

కారు బోల్తా.. ముగ్గురికి గాయాలు

జగిత్యాలక్రైం: కారు బోల్తా పడిన ఘటనలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఆదివారం పని నిమిత్తం కారులో చల్‌గల్‌కు వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తుండగా వాహనం చల్‌గల్ శివారులోని నిజామాబాద్–జగిత్యాల ప్రధాన రహదారిపై అదుపుతప్పి రోడ్డుకు కిందికి దూసుకెళ్లి, బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురూ గాయపడ్డారు. బాధితులను స్థానికులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

వైభవంగా బోనాల జాతర



కోరుట్లటౌన్: బోనాలతో వెళ్తున్న మహిళలు



మేడిపల్లి: జాతరలో పాల్గొన్న విప్ ఆది

కోరుట్లటౌన్: పట్టణంలో ఆదివారం అమ్మవారికి బోనాల జాతర మహోత్సవం వైభవంగా జరిగింది. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

అయిలాపూర్‌లో..

అయిలాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల జాతర ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

మేడిపల్లి: గూండ్లపల్లి గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, చేపూరి నాగరాజు, మాదం వినోద్, గడ్డం జలందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, నీరటి మల్లేశం, మార్గం నర్సారెడ్డి, సాయిని గంగారెడ్డి, ఉరుమట్ల నర్సయ్య, దాసరి శంకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

అభయాంజనేయస్వామి వార్షికోత్సవం

కోరుట్లటౌన్: చింతలవాడ అభయాంజనేయస్వామి దేవాలయంలో 9వ వార్షిక వేడుకలు ఆదివారం నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. సహస్ర కలశాలకు అభిషేకం, రుద్ర చండీ హోమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. నిర్వాహకులు గంగాధర్, నూనె పోశెట్టి, నూనె రాములు, నీరుగొండ మల్లయ్య, నారాయణ, వీర్నాల ఇస్తారి, చిత్తారి రమేశ్ పాల్గొన్నారు.

డబ్బుల విషయంలో గొడవ

కోరుట్ల రూరల్: జోగిన్‌పెల్లి గ్రామంలో సంఘం డబ్బుల విషయంలో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. ఒకరికి తీవ్ర గాయాలు కావటంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. జోగిన్‌పెల్లి గ్రామానికి చెందిన ముసుగు శంకర్ గతంలో సంఘంలో డబ్బులు తీసుకున్నాడు. ఈ డబ్బుల విషయంపై శంకర్‌ను ముసుగు రాము, ముసుగు నరేశ్ నిలదీశారు. ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. పరస్పరం దాడులు చేసుకున్నారు. ముసుగు శంకర్, మల్లేశం కర్రలతో దాడికి దిగారు. ఈ దాడిలో నరేశ్‌కు తీవ్ర గాయాలు కావటంతో కోరుట్ల ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం నరేశ్‌ను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పరామర్శ

జగిత్యాలటౌన్: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఇటీవల మరణించగా.. వారి కుటుంబాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నాయకులు రమేశ్ రావు, నవీన్‌రావు తదితరులున్నారు.

తుంగూర్ యువకుడికి డాక్టరేట్

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన దోసారపు విజయ్‌కుమార్‌కు కెమిస్ట్రీ విభాగంలో చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ సాధించారు. విజయ్‌కుమార్ తెలంగాణ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీ విభాగంలో ఫార్మస్యూటికల్ రంగంపై చేసిన పరిశోధనలకు గాను ఈ డాక్టరేట్‌ను అందజేశారు.

లారీ డ్రైవర్‌పై గుర్తుతెలియని వ్యక్తుల దాడి

మెట్‌పల్లిరూరల్: రాజేశ్వర్‌రావుపేట జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తులు ఓ లారీ డ్రైవర్‌పై దాడికి పాల్పడ్డారు. ఎస్సై అనిల్ కథనం ప్రకారం.. చావా ఆంజనేయులు లారీని నడుపుకొంటూ జగిత్యాల వైపు వెళ్తున్నాడు. మార్గమధ్యంలో రాజేశ్వర్‌రావుపేట వద్ద రోడ్డు పక్కన నిలిపాడు. క్లీనర్ అరుణ్‌కుమార్ కాలకృత్యాల కోసం పక్కకు వెళ్లాడు. అదే సమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆంజనేయులును దుర్భషలాడుతూ దాడికి పాల్పడ్డారు. అతని జేబులో ఉన్న రూ.8వేలు, లారీలో ఉంచిన రెండు సెల్‌ఫోన్లతో పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మెట్‌పల్లిలోని పాత బస్టాండ్ వద్ద ఆదివారం రాత్రి ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి బైక్‌లు నడుపుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వంతెనపై బీటీ రోడ్డు నిర్మాణమెప్పుడో..

చిత్ర కథ



బురదమయమైన రాయికల్-రామాజీపేట రోడ్డు

రాయికల్: పట్టణం నుంచి రామాజీపేట వంతెన కోసం రూ.1.40కోట్లు, రాయికల్ నుంచి మైతాపూర్‌కు వెళ్లే వంతెనకు రూ.2.91కోట్లు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ రెండు వంతెనలు నిర్మాణం పూర్తయినా.. బీటీ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో వర్షాకాలంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంతెనపై ఉన్న మట్టి రోడ్లపై వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ స్పందించి ఈ రెండు వంతెనలపై బీటీ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా చూడాలని మండల, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పూర్వ కలెక్టర్‌కు వీడ్కోలు పలికిన టీఎన్జీవోలు



యాస్మిన్‌భాషాను సన్మానిస్తున్న టీఎన్జీవోలు

జగిత్యాలటౌన్: జగిత్యాల కలెక్టర్‌గా పని చేసి ఇటీవల బదిలీపై వెళ్లిన షేక్ యాస్మిన్‌భాషాతోపాటు అదనపు కలెక్టర్ టీఎస్ దివాకరను టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. భోగ శశిధర్ మాట్లాడుతూ.. యాస్మిన్‌భాషా ఉద్యోగులతో మర్యాదపూర్వకంగా మెదలుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సత్యప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీవోల జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగేందర్‌రెడ్డి, నాయకులు సాహెద్‌బాబు, రవీందర్, రాజేందర్, సుగుణాకర్, సురేందర్‌నాయక్, మమత, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొలాస జిల్లాపరిషత్ పాఠశాలలో 1991–92 సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం జగిత్యాలలోని బీఎల్ఎన్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి ప్రధానోపాధ్యాయుడు నమీయొద్దీన్, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, జనార్దన్, నాగలక్ష్మిని ఘనంగా సన్మానించారు. కిషన్, సంజీవరెడ్డి, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, ఖాదీర్ పాషా, దామోదర్, శంకర్ పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. 1990–91 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులందరూ కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గురువులను ఘనంగా సన్మానించారు. ఆటపాటలతో సందడిగా గడిపారు. సట్ట శ్రీనివాస్, గాజుల మహేశ్, భద్రి నరేశ్, సతీష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

కళలను కాపాడుకోవాలి



మాట్లాడుతున్న లక్ష్మణమూర్తి

ఇబ్రహీంపట్నం: కళావారసత్వాన్ని అందించి కళలను కాపాడుకోవాల్సిన అవసరం నేటి సమాజంలో ఎంతైనా ఉందని కళాకారుడు లక్ష్మణమూర్తి అన్నారు. ఆదివారం గొధూర్ గ్రామంలో ప్రధాన కూడలి వద్ద కళాశక్తి ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కళాశక్తి కళాకారులు, గొధూర్ మార్షల్ ఆర్ట్స్ సభ్యులు, గొధూర్ కోలాట బృందం సభ్యులు, డప్పు బృందం సభ్యులు హాజరయ్యారు. జ్ఞాపకాలు పంచుకున్నారు. సినీ నటుడు గొధూర్ మురళి, కళాకారులు కొటగిరి వెంకటస్వామి, జగన్‌రావు, వెముల లింగారెడ్డి, సుధాకర్, వల్లకొండ రాజు, తిరుపతిరెడ్డి, చెట్ల శ్రీనివాస్, జోగయ్య, శోభన్, ఎడిపెల్లి నర్సయ్య, తెలుకుంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే..



డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పోలీసులు

జగిత్యాలక్రైం: మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం తప్పదని జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ అన్నారు. ఆదివారం మోతె శివారులోని గొల్లపల్లి రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపినవారిపై కేసులు నమోదు చేయడంతోపాటు ఇన్సూరెన్సు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేనివారికి జరిమానా విధించారు. ఏఎస్ఐ శంకరయ్య పాల్గొన్నారు.